రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

ప్రజల సురక్షిత ప్రయాణమే మనందరి లక్ష్యం

జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కొటిరెడ్డి ఆర్టిఏ,ఆర్టిసి,పోలీస్ అధికారులతో కో ఆర్డినేషన్ సమావేశాన్ని ఏర్పాటు చేవారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ప్రజల సురక్షితమైన ప్రయాణం బాధ్యత మనందరిపైన ఉందని ప్రజల ప్రయాణాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అదే విధంగా జిల్లా వాహనదారులు రోడునద నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.ఆర్టిసి వాహనాలు నిలిచే జంక్షన్‌లలో ప్రైవేట్ ప్యాసింజర్ వాహనాలు నిలిపితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్యాసింజర్ వాహనాలలో ఆర్టిసి బస్సులలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దు,ప్రయాణికుల జాగ్రత్తగా గమ్యాలను చేర్చాలని ఆర్టిఏ అధికారులు నిరంతరం వాహనాలపైన నిఘా పెట్టాలని,నిబంధనలు పాటించకుండా నడిపే వాహనాలపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ డిపార్ట్‌మెంట్ అధికారులు ఎల్లప్పుడు అన్ని శాఖలకు అందుబాటులో ఉంటామని అన్నారు.జిల్లాలోని అందరూ అధికారులు ఒకరితో ఒకరు సమన్వయంతో పని చేసి ప్రజల ప్రయా ణాలు సురక్షితంగా జరిగే విధంగా మరియు జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.కార్యక్రమంలో డిటిసి అదనపు మురళీధర్ ,వికారాబాద్,పరిగి,తాండూర్ డిఎస్పి అధికా రులు,ఆర్టిఏ అధికారులు,ఆర్టిసి అధికారులు,డిసిఆర్‌బి ఇన్స్ పెక్టర్ ,డిఎస్‌బి ఇన్స్ పెక్టర్,తదితరులు పాల్గొన్నారు.

రూ.40 లక్షలతో వైకుంఠధామంలో అభివృద్ధి పనులు

వైకుంఠధామంలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మున్సిపల్ 1వ వార్డులోని హిందూ వైకుంఠధామంలో చేపట్టిన అభివృద్ధి పనులను మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డిలు పరిశీలించారు. మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులోని కొండాపూర్ సర్వేనంబర్ 152లో హిందూ స్మశానవాటికకు జిల్లా కలెక్టర్ రెండు ఎకరాల ప్రభుత్వభూమిని కేటాయించగా రెవెన్యూ అధికారులు మున్సిపల్‌కు స్థలాన్ని అప్పగించారు. వైకుంఠధామంలో అభివృద్ధి పనులకు మున్సిపల్ నుంచి రూ.40 లక్షలు కేటాయించగా వివిధ పనులు చేపట్టారు. స్నానాల గదులు, నిరీక్షణ హాలు, దహనవాటికల నిర్మాణం చేస్తున్నారు. ఎన్‌ఎఫ్‌సీనగర్‌కాలనీ ఏర్పడి 32 సంవత్సరాలు గడుస్తున్నప్పటికి స్మశానవాటిక లేకపోవడంతో కాలనీలో చనిపోయిన వారి అంత్యక్రియలు నిర్వహించడానికి ఇబ్బందులు పడుతున్నారు. కాలనీకి అవతల జాతీయరహదారికి సమీపంలో వైకుంఠధామం నిర్మాణ పనులు తుది దశకు చేరుకోవడంతో ప్రారంభించేందుకు అధికారులు సిద్ధం చేస్తున్నారు. నిర్మాణ పనుల ప్రగతిని చైర్‌పర్సన్ పావని యాదవ్ అధికారులు, కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. స్థానిక కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి, మున్సిపల్ ఏఇ నరేశ్‌కుమార్, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాలర్‌రెడ్డి, కాంట్రాక్టర్ రవిలు ఉన్నారు.

మెడికల్ ఆఫీసర్ల పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

వికారాబాద్, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త:

జిల్లాలో ఖాళీగా ఉన్న మెడికల్ ఆఫీసర్ల పోస్టులకు కాంట్రాక్ట్ పద్ధతిన భర్తీ చేసేందుకు ధరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పాల్వన్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల రమేరకు ఎన్‌హెచ్‌ఎం ప్రోగ్రామ్ కింద జిల్లాలో ఖాళీగా ఉన్న 9 మెడికల్ ఆఫీసర్ల పోస్టులు ఒక సంవత్సరం కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆయుర్వేదం మెడికల్ ఆఫీసర్ పోస్టులు 5, హోమియోపతి మెడికల్ ఆఫీసర్ 3, నాచురోపతి మెడికల్ ఆఫీసర్ పోస్టులు 1 ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఈనెల 08 నుంచి 20 వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అన్ని పని దినాలలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ధరఖాస్తులు సమర్పించవచ్చని పేర్కొన్నారు. నోటిఫికేషన్ మార్గదర్శకాల దరఖాస్తు ఫారమ్‌లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వెబ్‌సైట్‌లో ఉంచడం జరిగిందని తెలిపారు.

జిల్లాలో కొనసాగుతున్న కంటి వెలుగు

శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి) ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడతగ కంటి వెలుగు శిబిరాన్ని ప్రారం భించగ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోనూ కంటి వెలుగు శిబిరాలు కొనసాగుతున్నాయి. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో కంటి వెలుగు శిబిరాలు డిఎంఅండ్‌హెచ్ ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్నా యి. జిల్లాలోని మూడు మున్సిపల్ కార్పోరేషన్‌లలో, ఏడు మున్సి పాల్టీలలో, ఐదు మండలాల్లో కంటి వెలుగు శిబిరాలు కొనసాగుతు న్నాయి. ప్రతి మండలంల, ప్రతి మున్సిపాల్టీలలోనూ బృందాలుగ ఉండి కంటి వెలుగు శిబిరాలను అంతట నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగ 480 ప్రాంతాల్లో, 79బృందాలు ఉండి కంటి వెలుగు శిబిరాలను నిర్వహిస్తున్నారు. 27లక్షల51వేల810మందికి కంటి పరీక్షలు చేయాలని ప్రణాళికలు రూపొందించి కంటి వెలుగు శిబిరా లను నిర్వహిస్తున్నారు. జిల్లా అధికార యంత్రాంగంను కూడ అప్ర మత్తం చేసి మండల,జిల్లా స్థాయి అధికారులను పర్యవేక్షణ చేసే బాధ్యతలను అప్పగించి నిర్వహిస్తుంది. జిల్లాలో వారంలో ఐదు రోజుల పాటు శిబిరాలను నిర్వహిస్తున్నారు. శని,ఆదివారం రోజుల లో మాత్రం కంటి వెలుగు శిబిరాలకు సెలవులు ఇవ్వటం జరిగింది. జిల్లా వ్యాప్తంగ కంటి వెలుగు శిబిరాలు నిర్వహించటం, ప్రజలను చైతన్యం చేస్తూ శిబిరాలలో పాల్గొని కంటి పరీక్షలు చేసుకునేలా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామపంచాయతీల కార్యదర్శులు, ఎంపిడిఓలు కృషి చేస్తున్నారు. గ్రామాల వారీగ, మున్సిపాల్టీ వార్డుల వారీగ ముందుగానే కంటి వెలుగు శిబిరాలు

లక్ష్మాపూర్‌లో కంటి వెలుగుశిబిరాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ సింగం అంజనేయులు,పాల్గొన్న తదితరుల దృశ్యం

నిర్వహించే తేదీలను ప్రకటించి దశలవారీగ గ్రామాలలో, వార్డులలో పూర్తి చేస్తున్నారు. ఈ కంటి వెలుగు శిబిరాలు రెండు నెలల వరకు కొనసాగే అవకాశాలు ఉన్నాయి. గ్రామాలలో, మున్సిపాల్టీలలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొంటు కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి కృషి చేస్తున్నారు. ప్రజలు అందరు కూడ కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకునేలా శిబిరాలకు ముందుగానే ప్రచారం చేయటానికి ప్రణాళికలు చేపట్టి విజయవంతం చేయటానికి కృషి చేస్తున్నారు. కంటి వెలుగు శిబిరా

కంటి వెలుగు శిబిరాలు కొనసాగుతున్న దృశ్యం

లను జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

..లక్ష్మాపూర్‌లో కంటి వెలుగు శిబిరం ప్రారంభం..

లక్ష్మాపూర్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆ గ్రామ సర్పంచు సింగం అంజనేయులు ప్రారంభించారు. మంగళవారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచు సింగం అంజనేయులు ప్రారంభించారు. దీనిలో గ్రామ ఉపసర్పంచు, పలువురు వార్డుసభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధులు, వైద్యులు, ఎఎన్ఎం, ఆశవర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆడపిల్లల పట్ల వివక్ష చూపరాదు

ఆమనగల్లు, ఫిబ్రవరి07, ప్రభాతవార్త:

భేటి బచావో-భేటీ పడావో అనేది భారత ప్రభుత్వం బాలికల సంక్షే మం కోసం, వారి చదువుల కోసం ప్రవేశపెట్టిన పథకమని పలువురు వక్తలు అన్నారు. విద్యతోనే ఉన్నత స్థానం లభిస్తుందని, ఆడపిల్లలను ఇంటికే పరిమితం చేయకుండా ఉన్నత చదువులు చదివిస్తే వారు నవసమాజ స్థాపనలో భాగస్వాములు అవుతారని ఉద్భోదించారు. ఆమనగల్లు పట్టణంలోని కళ్యాణి గార్డెన్స్‌లో మంగళవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భేటీ బచావో-భేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఐసిడిఎస్ పరిధిలోని ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్లు, విద్యార్థులు హాజరైనారు. సిడిపిఒ సక్కుభాయి అధ్యక్షతన జరిగిన సమావేశానికి జిల్లా వెల్ఫేరు ఆఫిసర్ మోతి, స్టాండింగ్ కమిటీ చైర్‌పర్సన్ విశాలా, స్థానిక ఎంపిపి అనిత విజయ్, జడ్పిటిసి అనురాధపత్యనాయక్, మున్సిపాలిటీ వైస్ చైర్మ న్ భీమనపల్లి దుర్గయ్య, ఆమనగల్లు, కడ్తాల, మాడ్గుల ఎంపిడిఓలు ఫారూఖ్ హుస్సేన్, రామకృష్ణ, రాఘవులు, ఆమనగల్లు తహశీల్దార్ జ్యోతి, కౌన్సిలర్లు విక్రమ్‌రెడ్డి, చెన్నకేశవులు హాజరైనారు. అంతకు ముందు స్థానిక ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థినులతో కలిసి పట్టణంలోని హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై ర్యాలీ నిర్వహించి ఆడపిల్లల ఆవశ్యకతపై నినాదాలు చేశారు. అనంతరం కళ్యాణి గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో అతిథులు ఆడపిల్లల గురించి వివరించారు. ప్రతిఒక్కరూ ఆడపిల్లలను గౌరవించాని సూచించారు. ఉన్నత చదువులతోనే ఆడపిల్లలు బంగారు భవిష్యత్తును పొందుతారని చెప్పారు. మగబిడ్డలు ఇస్తున్న ప్రాధాన్యత ఆడబిడ్డలకు ఇవ్వాలని వారు తల్లిదండ్రులకు సూచించారు. కంప్యూటర్ యుగంలో కూడా ఆడపిల్లల పట్ల వివక్ష చూపడం దురదృష్టమని ఆవేదన వ్యక్తం చేస్తు

చిన్నారి చేత కేక్ కట్ చేయిస్తున్న ఐసిడిఎస్‌శాఖ అధికారులు

న్నారు. ఆడబిడ్డల ఎదుగుదలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలు నిర్వహిస్తున్నదని కొనియాడారు. 2015లో కేంద్ర ప్రభుత్వం 100కోట్ల నిధులతో భేటి బచావో-భేటి పడావో కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. సమావేశానికి హాజరైన విద్యార్థినులకు నిర్వహకులు ఎగ్జామ్ ప్యాడ్స్ అందజేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సరళ, శబరి, జయమ్మ, తిరుమల, బాలమణి తదితరులు ఉన్నారు.

ధరణి సహాయ కేంద్రాన్ని విధిగా ఏర్పాటు చేయాలి

జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో ధరణి సహాయ కేంద్రాన్ని విధిగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ నారాయణ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం కలెక్టర్ మాట్లాడుతూ....తహసీల్దార్ కార్యాలంలో ఉన్న ధరణి సహాయ కేంద్రంలో రెవెన్యూ మరియు దరణి పోర్టల్‌పైన అవగాహన కల్గిన ఒక ఉద్యోగిని నియమించాలని వచ్చిన దరఖాస్తు దారులకు దరణి సమస్యలపై ఉన్న సందేహలను నివృత్తి చేసి అతని యొక్క సమస్య పరిష్కరించదగినదా లేదా సివిల్ తగాదా కిందికి వస్తుందా అనే విషయాన్ని తెలుసుకునేలా చేసి పరిష్కరించదగిన సమస్యలను ధరణి పోర్టల్‌లో గల వివిధ మాడ్యూల్స్‌లో కావాల్సిన డాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో ఆప్లై చేసే విధంగా దరఖాస్తుదారునికి తగిన సూచనలు అందించాలన్నారు.సివిల్ దావాలు కిందికి వచ్చే సమస్యల

హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో రంగాపూర్‌లో వీర్లపల్లికి స్వాగతం పలుకుతున్న మహిళలు

నును ఆయా సివిల్ కోర్టులో పరిష్కరించుకునే విధంగా సూచించాలి వీలైనంత వరకు అనవసరమైన మరియు పరిష్కారం కాని దరఖాస్తుదారులను ధరణిలో ఆప్లై చేసి డబ్బులు వృధా చేసుకోకుండా సూచించాలని తెలిపారు.ప్రతి సోమవారం తహసీల్దార్ కార్యాయలం నందు ధరణి ఫిర్యాదుల విషయమై ప్రజావాణి ఏర్పాటు చేయాలని తహసీల్దార్ ఉదయం 10 : 30 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు దరఖాస్తులను స్వయంగా స్వీకరించాలని సూచించారు.

ప్రతి మి సేవ కేంద్రంలో ధరణి హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలి

మీసేవ సెంటర్‌లో ధరణి పోర్టల్‌పైన అవగాహన కల్గిన అపరేటర్‌ను మీసేవ సెంటర్ యాజమాని నియమించుకోవాలని ఏవి పరిష్కరం అవుతాయి. ఎవి పరిష్కారం కావు అనే విషయంలో తగు సూచనలు సలహలు తెలియజేసి అధికారులచే పరిష్కరం అయ్యే వాటిని ధరణి పోర్టల్‌లో ఆప్లై చేసే విధంగా అధికారుల పరిధిలో లేని సివల్ డిస్ప్యూట్స్ కేసులని సరియైన సివిల్ కోర్టులో పరిష్కరించుకునే విధంగా సూచించాలని పేర్కొన్నారు.

హాత్ సే హాత్ జోడో యాత్రకు జనం బ్రహ్మరథం

-అడుగడుగునా వీర్లపల్లికి జన నీరాజనం

నందిగామ ఫిబ్రవరి7,ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తలపెట్టిన భారత్ జోడో అభియాన్ యాత్ర స్ఫూర్తితో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సారథ్యంలో సాగుతున్న హాత్ సే హాత్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని నియోజక వర్గాల్లో కొనసాగుతున్న విషయం అందరికి తెలిసిందే.ప్రజల కష్టాలు తెలుసుకొని కేంద్ర=రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు ఎండగట్టి ప్రజల్లోకి తీసికెళ్లాలని అధిష్టానం ఆదేశాల మేరకు షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ చేపట్టిన హాత్ సే హాత్ జోడో పాదయాత్రకు ప్రజలు ఊరూర బ్రహ్మరథం పట్టారు.నందిగామ మండలంలోని మేకగూడ, రంగాపూర్ గ్రామాల్లోకి వీర్లపల్లి అడుగిడగానే మహిళలు మంగళ హారతులిచ్చి.విజయతిలకం దిద్ది స్వాగతించారు.పాదయాత్రలో వీర్లపల్లికి అపూర్వ స్పందన లభించింది.నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు ఆధ్వర్యంలో సాగిన ఈ యాత్రలో కాంగ్రెస్ నాయకులు సర్పంచ్ పాండు రంగారెడ్డి,ఎంపిటిసిలు కొమ్ముకృష్ణ,చంద్రాపాల్ రెడ్డి,దేపల్లే కుమార్ గౌడ్,స్థానిక నాయకులు సూక్యానాయక్,రవిందర్ గౌడ్,జ్ఞానేశ్వర్, మహిళా నాయకురాలు బాలమణి,దేపల్లే శంకరయ్య గౌడ్,అంజి యాదవ్,

టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేస్తున్న పాదయాత్రలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు, శామీర్‌పేట మండల మాజీ జడ్పీటిసి పి.బాలేశ్,పలువురు నాయకులు

రేవంత్‌రెడ్డి పాదయాత్రలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ నాయకులు

శామీర్‌పేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

టిపిసిసి అధ్యక్షులు,మల్కాజ్‌గిరి ఎంపి ఎ.రేవంత్‌రెడ్డి ములుగు నియోజకవర్గంలో చేస్తున్న పాదయాత్రలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు, శామీర్‌పేట మండల మాజీ జడ్పీటిసి సభ్యులు పి.బాలేశ్ పాల్గొన్నారు. మంగళవారం శామీర్‌పేట మండలం నుంచి ఆయన ములుగు జిల్లాలో కొనసాగుతున్న టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేస్తున్న పాదయాత్రలో పాల్గొని కలిసి బాలేశ్ ఆశీస్సులు అందుకున్నారు. అదే విధంగ ఎమ్మెల్యే సీతక్కను కూడ కలుసుకుని బాలేశ్ ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగ మాజీ జడ్పీటిసి పి.బాలేశ్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి చేస్తున్న పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు. వచ్చె ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటం ఖాయమని పి.బాలేశ్ పేర్కొన్నారు. మేడ్చల్ నియోజకవర్గం నుంచి దళితనాయకునిగా కాంగ్రెస్ సీనియర్ నాయకునిగా ఉన్న తనకు మేడ్చల్ నుంచి ఎమ్మెల్యే పదవికి పోటీ చేయటానికి కాంగ్రెస్ టికెట్ కేటాయించాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటి వరకు ఓసిలకు మాత్ర మే మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ దక్కుతుందని, ఓ సారి దళితులకు మేడ్చల్ కాంగ్రెస్ సీటు టికెట్ ఇవ్వాలని కోరుతున్నట్లు బాలేశ్ పేర్కొన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకవెళ్లటం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో మేడ్చల్ నుంచి కాంగ్రెస్ టికెట్ ఇస్తే పోటీ చేయటానికి సిద్దంగ ఉన్నట్లు బాలేశ్ తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి మంచి అవకాశాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. రేవంత్‌రెడ్డి పాదయాత్ర కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పటిష్టతకు మరింత నాంది కానున్నట్లు పి.బాలేశ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే నాయకులకు గుర్తింపును ఇవ్వాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

పారదర్శకంగా మైనార్టీ కార్పొరేషన్ రుణాలు లబ్ధిదారుల ఎంపిక

-సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి బాలేశ్వర్‌గుప్తా

సభ్యుల సమక్షంలో లాటరీ పద్ధతిన లబ్ధిదారుల ఎంపికను నిర్వహిస్తున్న దృశ్యం

యాలాల ఫిబ్రవరి 7,ప్రభాతవార్త :

యాలాల మండలంలో మంగళవారం మైనార్టీ కార్పోరేషన్‌కు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగింది.మండల పరిషత్ అధ్యక్షులు తాళ్లపల్లి బాలేశ్వర్‌గుప్తా,ఎంపిడిఒ పుష్పలత తదితరుల సమక్షంలో లాటరీ పద్ధతిలో ఎంపిక నిర్వహించారు.యాలాల మండలానికి ప్రభుత్వం మైనార్టీ కార్పోరేషన్ కింద కేవలం 7 యూనిట్లకు మాత్రమే సబ్సిడీ రుణాలు అందజేసేందుకు ప్రతిపాదించింది. అయితే 7 యూనిట్లకు గాను మండలంనుంచి సుమారు 257 మంది రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు.37 గ్రామ పంచాయతీలలో ఉన్న మైనార్టీలకు గాను కేవలం 7 మంది లబ్ధిదారులకుమాత్రమే సబ్సిడీ రుణాలు అందించేందుకు కార్పోరేషన్ కింద లబ్ధిదారులను ఎంపిక చేయడం పట్ల లాటరీలో అదృష్టం వరించని లబ్ధిదారులు పెదవి విరిచారు.కనీసం గ్రామానికి ఒక్కరికి చొప్పునా అయినా సబ్సిడీ రుణాలు అందించి ఉంటే బాగుండేదని లబ్ధిదా రులు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఎంపిపి బలేశ్వర్‌గుప్తా సమక్షంలో ఎలాంటి అవకతవకలు,పైరవీలు లేకుండా పూర్తిగా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయడంతో దరఖాస్తుదారులు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు ఎంపిటిసి సభ్యులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-ఏఎస్‌పీ అధికారి శ్రీనివాస్‌నాయక్

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:

ఈనెల 9, 10 తేదీలలో సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని 10 సంవత్సరాల లోపు ఆడపిల్లల తల్లిద ండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తపాలాశాఖ సహాయ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్స్ ఆఫీసెస్ సికింద్రాబాద్ తూర్పుసబ్ డివిజన్ అధికారి శ్రీనివాస్‌నాయక్ తెలిపారు. ఘట్‌కేసర్ పోస్టాఫీసులో మంగళవారం ఆయన మాట్లాడుతూ తపాలా కార్యాలయంలో కల్పిస్తున్న ఈఅవకాశాన్ని ఆడబిడ్డలు ఉన్న తల్లిదండ్రులు ఉపయోగించుకుంటే అమ్మాయి పెండ్లి సమయానికి వారికి ఆసరాగా ఉంటుందని తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఈనెల 9, 10 తేదీలలో ప్రత్యేక ఇక్కడ ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నామని రూ.250లతో సుకన్య సమృద్ధి యోజన ఖాతా ప్రారంభించాలని సూచించారు. పుట్టినతేదీ ధృవప త్రంతో పాటు తల్లి లేదా తండ్రి ఆధార్‌కార్డు, పాన్‌కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకొని తపాలా కార్యాలయానికి రావాల న్నారు. ఖాతాలో 15 సంవత్సరాల పాటు చెల్లించి మరో సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వారికి వడ్డీతో పాటు నగదు అందజే స్తామని పేర్కొన్నారు. ఈపథకానికి పంబంధించి వడ్డీరేటు సంవత్సరానికి 7.6 శాతం ఉంటుందని ఆయన తెలిపారు.

ఏఈఓలు విధులు సక్రమంగా నిర్వహించాలి

-ఏడీఏ రుద్రమూర్తి

సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ రుద్రమూర్తి

పెద్దేముల్,ఫిబ్రవరి 7ప్రభాతవార్త

ఏఈఓలు సక్రమంగా విధులు నిర్వహించాలని ఏడీఏ రుద్రమూర్తి అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతువేదికలో ఏఈఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఏఈఓలు తమ క్లస్టర్ పరిధిలో వ్యవసాయానికి సంభందించిన సూచనలు,సలహాలను రైతులకు అందిస్తు తమ ఉద్యోగ ధర్మాన్ని విస్మరించరాదని చెప్పారు.అంతేగాక సకాలంలో రైతుబంధు,రైతుభీమా,పీఎం కిసాన పంట నమూనా తదితర పథకాలను సకాలంలో పూర్తి చేసుకొని ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉంటూ సమయపాలన పాటిం చాలని ఆదేశించారు.ప్రతి మంగళ,శుక్రవారాల్లో తప్పకుండా ప్రతి ఏఈఓ తమ క్లస్టర్ పరిధిలో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేస్తు పంటల సాగు విధానంపై సూచనలు,సలహాలు అందించాలన్నారు.విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని,ఇకముందు రైతుల నుంచి ఎలాంటి పిర్యాదులు రాకుండా సేవలు అందించాలన్నారు.కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నసిరుద్దిన్, ముంబా పూర్ పెద్దేముల్,తట్టేపల్లి,కందనెల్లి క్లస్టర్‌ల ఏఈఓలు వినయ్‌కుమార్,బాల కోటే శ్వర్‌రావు శివ,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఆరవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష

యాచారం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని కిషన్ ఆగ్రో ఫీడ్ కంపెనీని తొలగించాలని చేపట్టిన రిలే నిరహార దీక్ష మంగళవారం ఆరవ రోజుకు చేరుకుంది. ఈ రిలే నిరహార దీక్షలకు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గాజుల పున్నమ్మ, మాల మహానాడు ప్రధాన కార్యదర్శి బొప్పని నగేష్, నల్లగొండ జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు గాదగోని మహేష్‌గౌడ్‌లు సంఘీ భావం తెలిపారు. డాక్టర్ చిక్కుడు గుండాలు, ఎంపిటిసి సుమతమ్మ, లోహిత్‌రెడ్డి, ఉపసర్పంచ్ కావలి జగన్, మాజీ సర్పంచ్ నాగిళ్ల వెంకటయ్య, వార్డు సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, విప్లవ్‌కుమార్, కస్సా నాయక్, గ్రామ ప్రజలు, కిషన్‌పెల్లి గ్రామ ప్రజలు దీక్షలో పాల్గొన్నారు.

రిలే నిరహార దీక్షలో పాల్గొన్న గ్రామ ప్రజలు

కల్యాణలక్ష్మిచెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం: ఎమ్మెల్యే

సంగారెడ్డి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: సిఎం కెసిఆర్ రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన సంక్షేమపథకాలు దేశానికేఆదర్శమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం. భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నారాయణఖేడ్, నిజాంపేటమండలంతోపాటు ఖేడ్ మున్సిపాలిటీకి చెందిన 133 మందికి మంగళవారం కల్యాణలక్ష్మి చెక్కులను ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఆడ పిల్లల పెళ్లిళ్లకు తల్లిదండ్రులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో కల్యాణలక్ష్మి పథకం ప్రవేశపెట్టి ఆదుకుంటున్నారని తెలిపారు. అలాగే కంటివెలుగు పథకంలో భాగంగా కంటిపరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలను అందజేస్తున్నారని తెలిపారు. అవసరమైనవారికి శస్త్ర చికిత్సలు జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేసి నిర్వహిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, ఎంపీపీ ఉపాధ్యక్షులు సాయిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రుబినాబేగం నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జగదీశ్వర్‌చారి, పార్టీ మండల అధ్యక్షుడు పరమేశ్వర్, ఎంపీపీ తనయులు రమేష్‌చౌహాన్, కౌన్సిలర్లు, పార్టీ మండల మాజీ అధ్యక్షులు ప్రభాకర్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఆయా గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఫోటో రైటప్ హెచ్ 5: నూతనంగా ఎన్నికైన నవాబుపేట కురుమ సంఘం

కురుమ సంఘం నవాబుపేట కార్యావర్గం ఎన్నిక

నూతనంగా ఎన్నికైన నవాబుపేట కురుమ సంఘం

సంగారెడ్డి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: హత్నూర మండలం నవాబుపేట కురుమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు సంఘం అధ్యక్షులు కొన్యాల మల్లేశం తెలిపారు. మంగళవారం సంఘం కార్యావర్గ సమావేశాన్ని నిర్వహించి, నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యక్షులుగా రంగంపేట శ్రీశైలం,కార్యదర్శిగా కంకరి ఎల్లయ్య, సహాయ కార్యదర్శిగా రంగంపేట మల్లేశం,కోశాధికారిగా జక్కుల నారాయణ, సలహా దారుగా ఎనగండ్ల నారాయణ, కార్యవర్గసభ్యులుగా,కోడూరి మల్లేశం,కంకరి మల్లేశం,ఎం.సత్యనారాయణ, ఇస్మాయిల్‌ఖాన్‌పేట బీరయ్య, వెంకటపురం శ్రీశైలం, రంగంపేట ఎల్లమ్మ, జక్కుల శివనీల ఎన్నికయ్యారన్నారు. గ్రామ కురుమ యువత సంఘం అధ్యక్షులుగా రంగంపేట హరిబాబు, ఉపాధ్యక్షులుగా వెంకటపురం మల్లేశం, కార్యాదర్శిగా కంకరి ఎల్లయ్య, సహాయ కార్యదర్శిగా జక్కుల ప్రభు, కోషాధికారిగా బడంపేట మల్లేశం, సలహా దారుగా జక్కుల బాబయ్య, కార్యవర్గ సభ్యులుగా ఇస్మాయిల్‌ఖాన్‌పేట రాం చందర్, బడంపేట బీరప్ప, రంగంపేట రాములు, జక్కుల రాములు, రంగంపేట మానిక్యం, బడంపేట రత్నమ్మ, రంగంపేట అమృతలు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెంకటపురం మల్లేశం,కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలుగుమీది పోచమ్మ ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

హాజరైన మదన్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి

సంగారెడ్డి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: హత్నూర మండలం శేర్‌ఖాన్‌పల్లి గ్రామం పరిధిలోని పలుగుమీద పోచమ్మ దేవాస్థానం అలయ కమిటి నూతన కార్యావర్గ ప్రమాణస్వీకారోత్సవం దేవాస్థానంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే సి.హెచ్.మదన్‌రెడ్డి, రాష్ట్రమహిళా కమీషన్ చైర్‌పర్సన్ వి.సునితాలక్ష్మారెడ్డిలు హాజరయ్యారు.ఈసందర్భంగా చైర్మేన్‌గా ఎన్.సుదర్శన్‌గౌడ్, వైస్ చైర్మేన్‌గా మధుసుధన్‌రెడ్డి,సభ్యులుగా నాగభూషణంగౌడ్, టి.నర్సింలు, జి.పోచయ్య, కె.సునితా, సురేష్, ఎక్స్ ఆఫిషియోసభ్యునిగా ఎం.శ్రీకాంత్‌లచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథులు మాట్లాడుతూ నూతన కార్యావర్గం ఆలయ అబివృద్ధికి కృషి చేయాలని సూచించారు. దేవాలయంకు సిసిరోడ్డు, మిషన్ భగీరథ తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని స్తానికులు కోరారు. అలయ కమిటి ప్రమాణ స్వీకారోత్సంలో ముఖ్యఅతిథులతోపాటు, ఎంపిపి నర్సింలు, జడ్పీటిసి అంజనేయులు,సర్పంచ్ లక్ష్మినారాయణ,అలయా ఇఒ శశిధర్, టిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, దుర్గారెడ్డి, అశోక్‌గౌడ్, మన్సూర్, ఆగమయ్య, సుధాకర్, శ్రీనివస్‌గౌడ్, ఎస్.ప్రభాకర్, కిషోర్, వార్డు సభ్యులు, పార్టీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తతితరులు పాల్గోన్నారు.

హాత్ సే హాత్ జోడో విజయవంతం కావాలని పూజలు

సంగారెడ్డి ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: హాత్ సే హాత్ జోడో కార్యక్రమం విజయవంతంగా కావాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు మంగళవారం మండలంలోని బోరంగ గ్రామంలోని నల్ల పోచమ్మ తల్లిని వేడుకున్నారు. నియోజకవర్గంలోని ఆయామండలాల్లో నిర్వహించే కార్యక్రమానికి ఎలాంటి ఆటంకాలు కల్గకుండా దీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నగేశ్‌కుమార్ శెట్కార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సిర్గాపూర్, నారాయణ ఖేడ్, నాగల్‌గిద్ద మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనీస్‌పాటిల్, తామిర్‌అలీ, మాణిక్‌రావు పాటిల్, నారాయణఖేడ్ పట్టణ అధ్యక్షులు సాయిలు పాటిల్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు,, ఎస్టీసెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్, నాయకులు గుత్తి రమేష్, పిఏసిఎస్ డైరెక్టర్ బస్వరాజ్, మాజీ జడ్పీటిసి సభ్యులు రూప్‌సింగ్, సంజీవ్ పాటిల్, పరశురాం, రాజు, లక్ష్మణ్, వైజనాథ్ తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయ సంచాలకులు

పుల్కల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:

మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న వరి పంటలను ఏడిఏ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు ఏడిఏ పలు సూచనలు చేశారు. నారుమడిలో గుళికలు వేయకపోతే నాటు వేసిన పక్షం రోజుల్లో, పిలక దశలో ఉన్న వరిపైరు పైన యాసంగిలో తప్పనిసరిగా ఎకరాకు క్యారోప్యూరాన్ 3 గ్రామాల గుళికలు 10 కిలోలు లేదా క్లోరాంట్రనిలిప్రోల్ 0.4గ్రామాలను 4 కిలోలవేసుకోవాలన్నారు. లార్వ దశలో పంట ఉంటే క్రినాల్‌పాసన 2 గ్రాములు, లీటరు నీటికి కలిపి పిచకారి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చైతన్య, ఏఇఒ మునీరా, పుల్కల్, ముద్దాయిపేట గ్రామాల రైతులు మంగలి రాజు, పాల్గొన్నారు.

నేడు న్యాల్‌కల్‌లో పాత పంటల జాతర

న్యాల్‌కల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: ఈ నెల 8వ తేదీన న్యాల్‌కల్‌లో డక్కన్ డెవలప్‌మెంట్ వారు పాత పంటల జాతర సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు డక్కన్ డెవలప్‌మెంట్ బాధ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు న్యాల్‌కల్‌లో నిర్వహించే జాతరలో పాత పంటల ప్రాముఖ్యతపై చర్చించడం జరుగుతుందన్నారు. పాత పంటల జాతరను పురష్కరించుకుని ప్రతి సంవత్సరం న్యాల్‌కల్‌లో రైతులతో సమావేశం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. న్యాల్‌కల్‌లో జరిగే కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, రైతు సంఘాల నాయకులు, రైతులు హాజరవుతూ తమ సూచనలు, సలహాలు చేస్తూ వస్తున్నారు. ఈ పర్యాయం సైతం మండల కేంద్రంలో డిడిఎస్ వారు పాత పంటల జాతర సమావేశాన్ని నిర్వహిస్తున్నారు.

తమ ఉనికిని విస్తరించడమే లక్ష్యం

నాగారం ఫిబ్రవరి7,ప్రభాతవార్త : ఎల్లక్ట్రాలక్స్ 100 సంవత్సరాలకు పైగా ఉత్తమమైన జీవనానికి ఆకృతినిచ్చిన భౌగోళికంగా అగ్రగామిగా ఉన్న ఉపకరణాల కంపెనీ, హైదరాబాద్ దాని రెండు ప్రత్యేకమైన రిటైల్ ఔట్‌లెట్స్‌ని దాని రిటైల్ ఉనికిని విస్తరించడాన్ని కొనసాగించడంలో భాగంగా ప్రారంభించింది.ఎల్లక్ట్రానిక్స్ యొక్క సంరక్షణ,రుచి,మరియు వెల్ బియింగ్ ఉపకరణాల పరిధి అంతటా భరణీయ ఇన్నోవేటివ్ సాంకేతికతతో కూర్చబడిన చక్కటి స్కాండనేవియన్ డిజైన్స్‌ని ఇప్పుడు వినియోగదారులు అన్వేషించవచ్చు.ఈ కొత్త ఔట్‌లెట్స్,టాస్ ఇంపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు గ్లోబల్ గ్రూప్‌తో భాగస్వామ్యంలో ఉన్నాయి.

బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి

ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

మాట్లాడుతున్న భూపాల్‌రెడ్డి

సిర్గాపూర్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:

బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే పేదల కళ్లలో ఆనందం కనిపిస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం సిర్గాపూర్ మండల కార్యాలయంలో షాదిముభారక్, కల్యాణలక్ష్మి చెక్కులను 32 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గానిలిచిందన్నారు. గ్రామ గ్రామాలకు తండాలకు సీసీ రోడ్లు, బీటీ రోడ్లు,విద్య, ఆరోగ్యం, ఇలా అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత భారస ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. అదేవిదంగా గల్లీ నుంచి ఢిల్లీ వరకు వారి ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజలకు చేసింది ఏందో చేప్పాలని అన్నారు. కల్ల బొల్లి మాటలకు కాంగ్రెస్ అబద్దాలకు బిజేపీ ప్రభుత్వాలని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. పక్కా రాష్ట్రాల్లో వారి ప్రభుత్వాలు పెన్షన్లు రూ.1200 మాత్రమే ఇస్తుందన్నారు. రాష్ట్రప్రభుత్వం రూ.2000 నుంచి రూ. 3000 వరకు పెన్షన్లు ఇస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభత్వం 60 సంవత్సరాలు చేయని అభివృద్ధి తెరాస ప్రభుత్వం 9 సంవత్సరాల నుంచి భారస ప్రభుత్వం చేసి ప్రజల్లోకి గర్వంగా తల ఎత్తుకుని వెళ్తున్నామన్నారు.కార్యక్రమంలో సిర్గాపూర్ ఎంపీపీ జార మహిపాల్‌రెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షురాలు పరగ్ బాయ్ మాధవరావు, ఎంపీడీఓ మంజుల, తహశీల్దార్ రత్నం, జాగృతి అధ్యక్షులు శేరికర్ అరుణ్ రాజ్, సర్పంచ్‌లు స్వప్న శంకరయ్యస్వామి, సంజీవరెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

సంగారెడ్డి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త: కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టరు అమిత్‌రాజ్ అన్నారు. మంగళవారం నారాయణఖేడ్ మండలంలోని ర్యాకల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందు గోలీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టరు రాజేశ్వర్, వైద్య సిబ్బంది, హెచ్ఎం చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆలయాలను దర్శించుకున్న కాట శ్రీనివాస్‌గౌడ్

ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

అమీన్‌పూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలో నిర్వహించిన శ్రీభ్రమరాంబిక మల్లికార్జున్‌స్వామి, ఎల్లమ్మతల్లి, బీరప్ప కామ రతి కళ్యాణ మహోత్సవంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీనివాస్‌గౌడ్ దంపతులకు శాలువ పూలమాలతో ఆలయ కమిటి సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మండల అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, సుధాకర్‌యాదవ్, రవీందర్, సత్యనారాయణ, మహేష్, శ్రీకాంత్‌యాదవ్, మూసాపేట్ మహేందర్, సహదేవ్, నరసింహ, ఎల్లయ్య, భిక్షపతి, గోపాల్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నరేష్, సాయి. అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కట్టమైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు రూ. 50 వేలు విరాళం

అమీన్‌పూర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: మండలంలోని పటేల్‌గూడ గ్రామంలో ఈ నెల 10వ తేదీ నుండి 13వ తేదీ వరకు నిర్వహించబోయే కట్ట మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ 50వేల రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణగౌడ్, రమేష్‌గౌడ్, రాజుగౌడ్, మాణిక్యం, ప్రభుగౌడ్, సతీష్‌గౌడ్, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కళాజాత ప్రదర్శన

పుల్కల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: మండల కేంద్రమైన పుల్‌కల్‌లో మంగళవారం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మెదకన జిల్లా పుల్కల్ బ్రాంచి ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. డిసిసి బ్యాంక్ అందిస్తున్న సేవలపై ప్రదర్శన ద్వార ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మేనేజర్ శ్రీలత, ఎబిఎం మురళి, పుల్కల్ ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్‌చారి, సొసైటీ సీఈవో, డైరెక్టర్లు, బ్యాంక్ ఖాతాదారులు పాల్గొన్నారు.

శ్రీపార్థివేశ్వరస్వామి ఆలయ శివరాత్రి మహోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

గజ్వేల్, ఫిబ్రవరి 7 (ప్రభాతవార్త): మహా శివరాత్రి సందర్భంగా ప్రజ్ఞాపూర్‌లోని శ్రీ పార్థివేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించనున్న శివరాత్రి మహోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ పార్థివేశ్వరస్వామి ఆలయం చాలా పురాతన దేవాలయం అని, స్వయంభూ లింగ ఆలయంగా ప్రసిద్ధి చెందినదని అన్నారు. పూర్తిగా రాతి కట్టడంతో నూతనంగా ఆలయ శిఖరం నిర్మించడం జరిగిందన్నారు. శివున్ని నమ్ముకున్న భక్తుల కోరికలు నెరవేరుతాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రతి శివరాత్రి రోజున స్వామివారి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 17వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరుగనున్న ఉత్సవాలలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు తుమ్మ శ్రీనివాస్, దేవాలయ ధర్మకర్త బెజుగామ విఠల్‌శర్మ, సాయిరెడ్డి, చంద నాగభూషణం, గుజ్జ వెంకటేశం, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, స్థానిక కౌన్సిలర్లు తలకొక్కుల భాగ్యలక్ష్మిదుర్గా ప్రసాద్, మర్కంటి వరలక్ష్మికనకయ్య, పంబాల అర్చనశివకుమార్, రజితగౌడ్, బొగ్గుల చందు, వార్డు అధ్యక్షుడు డాకని బిక్షపతి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, కో-ఆప్షన్ సభ్యులు ఉమర్, నంగునూరి సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు మన్నె వెంకటేశం, సాయిబాబా, రామచంద్రం పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్

హోమం నిర్వహిస్తున్న దృశ్యం

అంగరంగ వైభవంగా చండీ హోమం

సదాశివపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: మండల పరిధిలోని తంగడపల్లి శ్రీ కోటి బిల్వ లింగేశ్వర మఠం గురు గంగాధరస్వామి ఆశ్రమంలో 27వ వార్షిక మహోత్సవంలో భాగంగా నాల్గవ రోజు అంగరంగ వైభవంగా చండీ హవనం నిర్వహించినట్లు షణ స్థల బ్రహ్మ శ్రీశ్రీశ్రీ శివయోగి శివాచార్య మహాస్వామి అన్నారు. గొపూజ మహాగణపతి ఆవాహిత మంటపహారాధన, త్రిశక్తి చండి హవనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిత్విక్కులు జంగం మహేశ్‌స్వామి, జంగం విజమ్‌స్వామి, కేదార్నాథ్‌స్వామి, ఎంకార్‌స్వామి, సతీష్‌స్వామి, భక్తులు పాల్గొన్నారు.

ఈఎంఆర్ఐ సంస్థలో ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

పాపన్నపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: ఈఎంఆర్ఐ సంస్థలో ఉద్యోగాలు పొందేందుకు ఈ నెల 14వ తారీఖున నిర్వహించే ఇంటర్వ్యూలకు హాజరుకావాలని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రోగ్రాం అధికారి జూన్ షాహిత్, మెదక్ జిల్లా సూపర్‌వైజర్ మహేశ్‌కుమార్‌లు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. సంస్థలో పైలట్ ఈఎంటిఈ ఆరక్ష ఉద్యోగాల నియామకానికి ఈ నెల 14న మేడ్చల్ సమీపంలో గల ఈఎంఆర్ఐ కార్యాలయానికి హాజరుకావాలని వారు సూచించారు. పైలెట్ ఉద్యోగానికి 10వ తరగతి ఉత్తీర్ణులు అయి ఉండాలని, లైట్ మోటారు వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వయసు 23 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల లోపు ఉండాలన్నారు. ఈఎంటి ఉద్యోగానికి బిఎస్సీ నర్సింగ్ తదితర సంబంధిత కోర్సు పూర్తి చేసి ఉండాలని, వీఆర్వో ఉద్యోగానికి ఇంటర్మీడియట్ లేదా ఏదైనా డిగ్రీ పూర్తి చేసి ఉండాలని, కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలన్నారు. పూర్తి వివరాలకు 9494309644నను సంప్రదించాలన్నారు.

చెరుకు రైతులను ఇబ్బందులు పెట్టొద్దు : ఎమ్మెల్యే

ట్రైడెంట్ అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

జహీరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: ట్రైడెంట్ చక్కర కర్మాగారానికి చెరుకును తోలిన నియోజకవర్గంలోని చెరుకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా సకాలంలో బిల్లులు అందించాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ట్రైడెంట్ అధికారులకు సూచించారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులకు బిల్లులు సకాలంలో చెల్లించాలన్నారు. పరిశ్రమలో అన్ని సౌకర్యాలు, ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో చక్కర అభివృద్ధి సంస్థ కమీషనర్ రాజశేఖర్, ట్రైడెంట్ చక్కర పరిశ్రమ అధికారి సత్యనారాయణ, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, నాయకులు విజేందర్‌రెడ్డి, బాబా పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమ బడ్జెట్

సిద్దిపేట రూరల్, ఫ్రిబవరి 7, ప్రభాతవార్త : రాష్ట్ర బడ్జెట్ అన్ని రంగాలను సంతృప్తిపరిచేలా ఉందని బిఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు మెరుగు మహేష్ అన్నారు. సబ్బండ వర్గాల సంక్షేమ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావును హైదారాబాద్‌లోని ఆయన స్వగృహంలో మంగళవారం కలిసి పూల మొక్కను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడిన 8 ఏళ్లలో అభివృద్ధి సంక్షేమానికి రూ. 290396 లక్షల కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టుకోవడం సంతోషంగా ఉందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ సుపరిపాలనకు బడ్జెట్ నిదర్శనమన్నారు. తెలంగాణ లక్ష్యాలు నీళ్లు, నిధులు, నియమకాలు మంత్రి హరీష్‌రావు నేతృత్వంలో జరగడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్వీ నాయకులు భిక్షపతి నాయక్, యాదగిరి, శ్యామ్ యాదవ్, మహిపాల్‌గౌడ్, రమేష్, అరవిందర్‌రెడ్డి, రాజు, రవి, నరేష్, విజయ్, సతీష్ తదితరులు ఉన్నారు.

హరీష్‌రావుకు పూల మొక్కను అందజేసి కృతజ్ఞతలు తెలుపుతున్న బిఆర్ఎస్వీ నాయకులు

ఘట్‌కేసర్‌లో అక్యుప్రెషర్ వైద్యశిభిరం

ఘట్‌కేసర్‌లో అక్యుప్రెషర్ వైద్యశిభిరాన్ని సందర్శిస్తున్న మున్సిపల్ కమీషనర్ వేమనరెడ్డి, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్‌లో మంగళవారం అక్యుప్రెషర్ చికిత్స శిభిరం ప్రారంభించారు. ఎదులాబాద్ రోడ్డులోని శివాస్ బాయ్స్ హస్టల్‌లో మాజీ సర్పంచ్ మేకల సుజాత నర్సింగ్‌రావు సౌజన్యంతో శిభిరం నిర్వహిస్తున్నారు. ఈనెల 13 వరకు జరిగే శిభిరంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు చికిత్స చేస్తారని నిర్వాహకులు తెలిపారు. శిభిరంలో ఏలాంటి మందులు లేకుండా అక్యుప్రెషర్, మ్యాగ్నిటిక్, వైబ్రేషన్, సూజోక్ చికిత్స విధానంలో వైద్యం నిర్వహిస్తామని వైద్యులు డాక్టర్ డికె.వైష్ణవ్ తెలిపారు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.100 చెల్లిస్తే వారంరోజుల పాటు ప్రతిరోజు 15 నుంచి 20 నిముషాల పాటు చికిత్స అందిస్తామని పేర్కొన్నారు. మెడనొప్పి, తలనొప్పి, కీళ్లనొప్పులు, కళ్ల, రక్తపోటు, మధుమేహం, అసిడిటి, నడుమునొప్పి, తుంటినొప్పి, అర్థరైటిస్, అస్తమా, బ్రాంకైటిస్, నిద్రలేమి, థైరాయిడ్, ముకు ¿ సంబంధిత 100 సమస్యలకు పైగా ఈఅక్యుప్రషర్ విధానం ద్వారా చికిత్స అందిస్తామని తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్ పి.వేమనరెడ్డి, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డిలు శిభిరాన్ని సందర్శించి వివరాలు తెలుసుకొని చికిత్స చేయించుకున్నారు. మాజీ ఎంపిటీసీ మేకల నర్సింగ్‌రావు, కౌన్సిలర్ బండారి అంజనేయులు, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కందకట్ల పద్మారెడ్డి, నాయకులు బర్ల హరిశంకర్, పల్లె విజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ లోన్ల కోసం ఇంటర్వ్యూలు

తలకొండపల్లి ఫిబ్రవరి7,ప్రభాతవార్త :

మైనార్టీ లోన్ల కోసం 2022=23 సంవత్సరానికి ఆన్‌లైన్ నమోదు చేసుకున్న వారికి తలకొండపల్లి మండలంలో గురువారం ఉదయం 11గంటలకు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పేర్కొన్నారు.కావున మైనార్టీ లోన్లకు దరఖాస్తు చేసుకున్న అట్టి దరఖాస్తు జిరాక్స్ కాపీలు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఇప్పటి వరకు ఇచ్చిన తమ ఒరిజినల్ సర్టిఫికేట్స్‌తో ఇంటర్వ్యూకు హాజరుకావాల్సిందిగా తెలిపారు.ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ఇంక కార్యాలయంలో జిరాక్స్ కాపిలు సమర్పించని వారు ఒరిజినల్ సర్టిఫికెట్స్ రెండు సెట్లు జిరాక్స్ కాపిలతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని మండల అధికారులు సూచించారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీటీసి

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

యాచారం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

మండల పరిధిలోని గడ్డమల్లయ్యగూడ గ్రామంలో ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన నర్రె జంగయ్య కుటుంబాన్ని మంగళవారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, పీఏసీఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి పరామర్శించారు. మానవతా దృక్పథంతో భాదితుడి కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మంగళవారం స్థానిక నాయకుల చేతుల మీదుగా సదరు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అచ్చన బీరప్ప, బిఆర్ఎస్వి నియోజకవర్గ ప్రచార కార్యదర్శి అచ్చన దానయ్య, మండల కార్యదర్శి గౌర జంగయ్య, వార్డు సభ్యులు చింతపల్లి రామలింగారెడ్డి, ఆర్ల లక్ష్మి, చింతపల్లి

మత్స్యకారులు అన్ని రంగాలలో రాణించాలి

-ముదిరాజ్ మహాసభలో జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్

నందిగామ ముదిరాజ్ మహాసభ మండల కన్వీనర్‌గా మేకం రాజు ఎన్నుకున్న నాయకులు

నందిగామ ఫిబ్రవరి7,ప్రభాతవార్త :

మత్స్యకారులు కేవలం కులవృత్తికే పరిమితం కాకుండా అన్ని రంగాల లో రాణించాలని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ పిలుపునిచ్చారు. నందిగామలో జరిగిన మండల ముదిరాజ్ మహాసభ నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మత్స్యకారుల నాయకులనుద్దేశించి మాట్లాడారు..మిషన్ కాకతీయ పథకం ద్వార పురాతన చెరువులను పునరుద్దరించి,ఉచిత చేపపిల్లలను పంపిణీ చేసి మత్స్యకారులకు ఉపాధి మార్గం చూపి వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు.మత్స్యఆకార్మికుల అభివృద్ధి, సంక్షేమానికి షాద్‌నగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వై.అంజ య్య యాదవ్ అహర్నిశలు శ్రమిస్తూ మత్స్యకారుల ప్రగతికి పెద్దపీట వేశారన్నారు.

మండల కన్వీనర్‌గా మేకం రాజు ఏకగ్రీవం

మండల ముదిరాజ్ మహాసభ కన్వీనర్‌గా మేకం రాజును మూడవ సారి ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు.షాద్‌నగర్ ముదిరాజ్ మహాసభ అధ్య క్షుడు అంచె రాములు,మాజీ ఉపాధ్యక్షుడు గంట శంకర్,ఉపాధ్యక్షులు మంగ వెంకటేష్‌ల చెగూరు సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎం.విఠల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నందిగామ మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు జి.యాదయ్య, నర్స ప్పగూడ,మాజీ ఉప సర్పంచ్ రవిందర్,బుగ్గ నర్సింలు,బండారి రాజు, నీరటి అశోక్,పిట్టెల రాములు,శివకుమార్,మొడ్సు శ్రీను,గడ్డమీది మల్లే ష్,బండి రమేష్,నీరటి సురేందర్,గడ్డల యాదగిరి,పల్లేమోని రవి, గడ్డల శ్రీశైలం,పి.నరేష్,సాయి,నీరటి నరేష్,మొడ్సు నగేష్,ఆయా గ్రామాల సభ్యులు ఈ కార్యక్రమం ఎలక్ట్రానిక్ మీడియా తెలంగాణ అధ్యక్షుడు చెక్కల శ్రీశైలం,కె.యాదగిరి ముదిరాజ్,ముదిరాజ్ యువత అధ్యక్షుడు మంగ మధు,ఆధ్వర్యంలో జరిగింది.

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌పై శ్రీనివాస్ యాదవ్ హర్షం

తలకొండపల్లి ఫిబ్రవరి7,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా రంజక పాలన,ప్రజాసంక్షేమ,రైతు సంక్షేమం,విద్య వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ 2 లక్షల 90వేల 396 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ...తెలంగాణ ప్రభుత్వం శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రజల మేలు కొరే ప్రజా సంక్షేమమే ధ్యేయంగా వ్యవసాయ రంగానికి,రైతుబంధు,రైతుబీమా,రైతు రుణమా ఫీ,పథకానికి నిధులు కేటాయిండం హర్షదాయకమన్నారు.కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్,ఆసరా ఫించన్,రోడ్లు భవనాలు శాఖలకు అత్యధి క నిధులు కేటాయించి ప్రజాసంక్షేమమే ధ్యేయమని నిరూపించారన్నా రు.దేశంలో ఎక్కడ లేనటువంటి దళితుల అభివృద్ధి కొరకు దళితబంధు పథకానికి 17లక్షల 7వేల కోట్ల రూపాయలను కేటాయించడం ప్రత్యేకం గా తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు బడ్జె ట్లో 12వేల కోట్ల రూపాయలను కేటాయించి సొంత జాగాలోనే ఇల్లు కట్టుకునే వారికి 3లక్షల రూపాయలు మంజూరు చేయడం,రైతులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీకి నిదులు కేటాయించడం సంతో షమన్నారు.ఈ ప్రజారంజక బడ్జెట్,ఆమోదం పొందడం దేశంలోనే ఎక్కడ లేనటువంటి తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతూ పరిపాలన సాగిస్తుందన్నారు.ఈ బడ్జెట్‌తో తెలం గాణ రాష్ట్రంలో మరింత అభివృద్ధి సాధిస్తుందని మన ప్రియతమ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు,మంత్రి తన్నీరు హరిష్ రావుకు ప్ర త్యేక అభినందనలు తెలియజేస్తూ ఈ బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేశారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

తలకొండపల్లి ఫిబ్రవరి7,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన దేరంగుల చిట్టెమ్మ అనారోగ్యంతో మరణించడంతో ఈ విషయం తెలు సుకున్న బిఆర్ఎస్ పార్టీ తలకొండపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ టి.చంద్రశేఖర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 3వేల రూపాయ లను ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్య క్షుడు ఎదుల రాజు,ఉపాధ్యక్షుడు కానుగుల జంగయ్య,వారునడ మెంబ ర్ దేరంగుల వెంకట్ రాములు,అనంత రాములు,ప్రశాంత్ రెడ్డి,కానుగు ల మల్లేష్,కొల అశోక్,శ్రీశైలం,దెరంగుల శ్రీను,పాండు,విజయ్, కొండ ల్,యాదయ్య, వెంకటయ్య,ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో : గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన వడ్డే చిట్టెమ్మ మరణించిన విషయాన్ని వైస్ ఎంపిపి మ్యాక శ్రీనివాస్ రెడ్డి ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబా నికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ ఉప్పల ట్రస్ట్ ద్వాఆర 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతిని అంత్యక్రియాల నిమిత్తం వారి కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, రాజశేఖ ర్,వెంకటయ్య,పాండు,యాదయ్య,వెంకటయ్య,అనంతరాములు,కొండ లు,విజయ్,తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

తలకొండపల్లి ఫిబ్రవరి7,ప్రభాతవార్త : సిఎం సహాయనిధి పేదలకు వరంగా మారిందని ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం తలకొండపల్లి మండల పరిధి లోని చెన్నారం గ్రామపంచాయతీకి చెందిన ముకేశ్ తండ్రి భద్రప్పకి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకా రంతో మంజూరైన 50వేల రూపాయల చెక్కును ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరూ సిఎం సహాయ నిధి చెక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో చెన్నారం సర్పంచ్ తిపిరెడ్డి స్వప్న భాస్కర్ రెడినడ,చుక్కపూర్ ఎంపిటిసి నాలాపురం వందన శ్రీనివాస్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత

తలకొండపల్లి ఫిబ్రవరి7,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల వెల్జాల్‌లోని వేదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలో సందర్భంగా స్వామి వారి కల్యాణానికి హాజరు కావా లని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి రాఘవేంద్ర రెడ్డి,ఎంఆ ర్ఓ,ఎంపిడివో,ఎస్సైలను ఆలయ ధర్మకర్త శ్రీనివాస మూర్తి ఎంపిటిసి అంబాజీ,మాజీ ఉప సర్పంచ్ నర్సింలు,చర్ల వెంకట్ రెడ్డి,పొద్దుటూరి అ శోక్ గుప్తా,ఏన్నాం వెంకట్‌రెడ్డిలు కలిసి ఆహ్వాన పత్రికని అందజేశారు.

అభివృద్ధి కోసమే పంచాయతీల ఏర్పాటు : ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్

కడ్తాల్, ఫిబ్రవరి07, ప్రభాతవార్త:

మారుమూల గ్రామాలను అభివృద్ధి పరిచేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ నూతన పంచాయతీలను ఏర్పాటు చేశారని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. నూతన పంచాయతీలతో అనేక తండాలు, గ్రామాలు ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నాయని చెప్పారు. మంగళవారం కడ్తాల మండలం రేఖ్య తండాలో గ్రామపంచాయతీ నూతన భవనం, సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సర్పంచ్ హరిచంద్‌నాయక్‌తో కలిసి ప్రారంభించారు. అనంత రం ముఖ్యమంత్రి కెసిఆర్, బిఆర్ఎస్ ప్రభుత్వంపై ప్రశంసల జల్లు కురిపిం చారు. పాలనా సౌలభ్యం కోసం ముఖ్యమంత్రి మండలాలు, పంచాయతీలు, జిల్లాలను ఏర్పాటు చేశారని కొనియాడారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్, పాక్స్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త, మాదారం సర్పంచ్ సాయిఉల, ఎంపిటిసి మంజుల చంద్రమౌళి, నర్సింహ్మగౌడ్, ఉపసర్పంచ్ రామకృష్ణ పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్‌ఫండ్ అందజేత

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. కడ్తల్ మండల కేంద్రానికి చెందిన గుద్దేటి సాయికుమార్‌గుప్తా మంజూరైన సిఎం రిలీఫ్‌ఫండ్ రూ. 28వే ల విలువ గల చెక్కును లబ్దిదారునికి మంగళవారం ఎమ్మెల్యే అందజేశారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్

సిఎం రిలీఫ్‌ఫండ్ ఆర్థిక సహాయంతో పేదలు కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారని కొనియాడారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలం గాణ రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతున్నదని చెప్పారు. కార్యక్రమంలో డిసిసి బి డైరెక్టర్, పాక్స్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త, మాడ్గుల మండల బిఆర్ఎస్ నాయకులు జైపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణ, గుర్క రాజేందర్, బిక్యనా యక్ తదితరులు ఉన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

లబ్ధిదారులకు చెక్కులను వంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్, ఫిబ్రవరి 7, (ప్రభాతవార్త) :

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరంలాంటిదని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. మంగళవారం నాడు స్థానిక జీఎం పటేల్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వం నుంచి మంజూరైన చెక్కులను ఆయన లబ్ధిదారుకుల అందజేశారు. ఈ డబ్బులను సద్వినియోగం చేసుకోవాల ని లబ్ధిదారులను కోరారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి గర్భిణీ స్త్రీలతో ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే లబ్ధిదారులందరికీ పోషక ఆహారం, మందులు ఎలా పంపిణీ చేస్తున్నా రని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల నుంచి వచ్చే రోగులకు సరైన వైద్యం అందించి మందులను ఇవ్వాలని ఆయన డాక్టర్ అమృత జోసఫ్‌కు సూ చించారు. ఈ కార్యక్రమాలల్లో సర్పంచులు కావలి ఆదిలక్ష్మీ యాదయ్య, నర్సిం హ్మారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు రెడ్డి నర్సింలు, బీఆర్ఎ స్ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, దేవదాయ ఛైర్మన్ జెగ్గమ్మెల్ల గోపాల్ నాయ కులు ఎదిరా రామకృష్ణ, జగదీశ్వర్‌గౌడ్, బి.మాణయ్య, గోపాల్, రాజు, రా మేశ్వర్‌రెడ్డి, శేఖర్, బుయ్యని రవి, ఎ.మాణయ్య, గండేటి విజయ్, దర్గా రాం చందర్, సచిన్, బోరిగ రత్నయ్య శ్రీను, నర్సింలు, ప్రవీణ్‌గౌడ్, సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు

- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్

షాద్‌నగర్, ఫిబ్రవరి 7, (ప్రభాతవార్త) :

రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని, ఈ రాక్షస పాలన అంతం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడితేనే ప్రజలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందుతాయని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నా రు. హత్ సే హత్ జోడో యాత్రలో భాగంగా షాద్‌నగర్ 8వ వార్డు కౌన్సిలర్ శాంతమ్మ ఆధ్వర్యంలో 8వ వార్డు, 26వ వార్డులో కాంగ్రెస్ నాయకులు ప్రజలను కలిసి వారి కష్ట సుఖాలను తెలుసుకొని పార్టీ సిద్దాంతాలను వివరిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితిగా సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీని వాస్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, కాంగ్రెస్ పార్టీ హయంలోనే ప్రజలకు మేలైన పాలన అందుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నియంత పాలన కొనసాగిస్తున్నారని, అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉద్యోగాలు లేక నిరుద్యో గులు, సబ్సిడీ విత్తనాలు లేక రైతులు ఇలా అందరు ఇబ్బందులు పడుతున్నా రని వారి ఇబ్బందులు తెలుసుకోవడానికే ఈ హత్ సే హత్ జోడో యాత్ర చేస్తున్నామని అన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో టీపీసీ సీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు ప్రతి నియోజకవర్గంలో హత్ సే హత్ జోడో యాత్ర చేస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతి వస్తువుకు రేటు పెంచి నిరుపేదలపై అధిక భారం మోపుతుందని, కార్పోరేట్ కంపెనీలకు తొత్తులుగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయా లని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దంగు శ్రీనివాస్‌యాదవ్, ఆలుగడ్డ ప్రవీణ్‌యాదవ్, ఎన్ఎస్‌యూఐ జాతీయ కోఆర్డినేటర్ దినేష్‌సాగర్, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవికాంత్, తెలంగాణ స్టేట్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ మధు, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రవీందర్, వంశీగౌడ్, జిల్లా ప్రధాన కార్య దర్శి ప్రవీణ్‌యాదవ్, కార్యదర్శి ఉదయ్‌గౌడ్, షాద్‌నగర్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు కాట సుదీర్, సీనియర్ నాయకుడు సుదీర్ పాల్గొన్నారు.

వార్డులో ప్రజలతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు.

చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘ నాయకుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార దృశ్యం

యాచారం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

టిఎస్ పిఆర్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలో ఎమ్మె ల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని కుర్మిద్ద, చింతపట్ల, నందివ నపర్తి, మేడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోవర్ధ న్‌యాదవ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ప్రతాప్‌రెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, రాజేశ్వ ర్‌రెడ్డి, రాఘవేందర్‌లు ప్రచారం చేపట్టారు. ఉపాధ్యాయులకు పిఆర్‌సి ఇప్పించామ ని, ప్రమోషన్లు, బదిలీలు ఇప్పిస్తామని చెప్పి మాట తప్పకుండా ఇప్పించామన్నారు. ఇంకా మిగిలిన హెల్త్ కార్డు, పండిట్, పిఇటి పోస్టుల అప్‌గ్రేడేషన్, సిపిఎస్ రద్దు చేయించి త్వరలోనే ఉపాధ్యాయుల సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తున్న పిఆర్‌టియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డికి మొదటి ప్రాధా న్యత ఓటు వేసి గెలిపించాలని మండల ఉపాధ్యాయులకు విన్నవించారు. ఈ కార్య క్రమంలో పిఆర్‌టియు మండల శాఖ అధ్యక్షుడు మర్రిపల్లి మహేష్‌యాదవ్, బోజ య్య, యాదగిరి, మండల భాద్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ పోస్టర్ ఆవిష్కరణ

కొడంగల్,ఫిబ్రవరి 7ప్రభాతవార్త

కొడంగల్ పట్టణంలోని మక్కా మసీదులో మంగళవారం మాజీ ఉపసర్పంచ్ ఎస్ఎం.గౌసన్ అద్వర్యంలో తెలంగాణా మైనార్టీ రెసిడెన్షియల్ ఎడూ ్యకేషన్ పోస్టర్ ను అవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఉన్నత విద్య కోసం మూడు వేల మంది కంటే ఎక్కువ మంది మన బెెమ్రిస్ విద్యార్థులు దేశవ్యాప్తంగా ఉన్న వివిధ ప్రధాన విద్య సంస్థల్లో ప్రవేశాలు పొందడం జరిగిందన్నారు.ప్రతి విద్యార్థి చదువుకోవాలని ప్రతి ఇల్లు ప్రగతి సాధించాలి అనే నినాదంతో ప్రవేశానికి ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని,ఇందుకుగాను ప్రతి ఒక్కరు పేర్లు నమో దు చేసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.2023-24 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి ప్రవేశానికి ధరఖాస్తులు స్వీకరించడం జరుగు తుందని,అంతేగాక మైనార్టీ విభాగంలో 6,7,8 తరగతుల్లో మిగిలిన ఖాళీలకు ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.

పోస్టర్‌ను విడుదల చేస్తున్న నాయకులు

వృత్తి వ్యవసాయం...ప్రవృత్తి విలన్

-వెండి తెరపై వెలుగుతున్న వెంకమ్మగూడ యువకుడు

చెగూరులో మిత్రులతో కలిసి మాట్లాడుతున్న విలన్ భగవాన్ రాజ్

నందిగామ ఫిబ్రవరి7,ప్రభాతవార్త :

అతను మాత్రం సహజంగా సున్నితమైన మనస్తత్వం గల మృదు స్వభా వి...విలక్షణమైన గుణం.కాని వెండి తెరపై విలన్ పాత్రలో జీవం పోసి చూసేవారికి దడపుట్టించి ప్రేక్షకుల ఆదారాభిమానాలు మూటగట్టుకున్నా డు.నందిగామ మండలం వెంకమ్మగూడ గ్రామానికి చెందిన వడేనడ భగవాన్ రాజ్ వృత్తి రిత్యా వ్యవసాయ కుటుంబంలో పుట్టిన మద్య తరగతి కుటుంబీకుడు.తండ్రికి చెదోడు వాదోడుగా సహాయమందిస్తూనే అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు.సినిమాలో రంగ ప్రవేశం చేసి వెండి తెరపై విలన్ రూపంలో వడ్డే భగవాన్ రాజ్ ఒక వెలుగు వెలుగుతూ..ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాడు.ఇటివల విడుదలైన వీరసింహ రెడ్డి సినిమాల్లో విలన్ పాత్రలో హీరో బాలకృష్ణతో నటిం చారు.ప్రేక్షకలోకంలో ఒక వెలుగు వెలిగిన బ్లాక్ బాస్టర్ మూవి కెజీఎఫ్ లో ప్రధాన విలన్ అనుచరులలో ఒకరిగా నటించి ప్రేక్షకుల మన్ననలు అందుకున్నారు.అత్యంత ప్రజాదరణ పొందిన బాహుబలి సినిమాల్లో విలన్ పాత్రలో నటించి పెద్ద సక్సెస్ అయిన సంగతి తెలిసిందే. టాలివు డ్ స్టార్ హిరో విక్టరీ వెంకటేష్ నటించిన ఎఫ్ 3లో నటించారు.అదే విధంగా మైకిల్,ఇంటలీజెంట్‌లో విలన్ పాత్రలో నటించినట్లు భగవాన్ రాజ్ వెల్లడించారు.నటనలో విలన్‌గా రాణించడానికి తన గురువుల పాత్ర అమోఘమని చెప్పారు.ఫైట్‌మాస్టర్ రాంలక్ష్మణ్,వెంకట్ మాస్టర్, రామక్రిష్ణ మాస్టర్ నేర్పిన పాఠాలు,సలహాలు,సూచనలు నేనింతవాడిని కావడానికి కారణమయ్యాయన్నారు.ప్రస్తుతం రెబల్‌స్టార్ వారసుడు యంగ్ డైనమిక్ హిరో ప్రభాస్ నటిస్తున్న సలార్ మూవిలో వడెనడ భగ వాన్ రాజు విలన్ పాత్రలో కనబడనున్నారు.వెండితెరపై విలన్ పాత్రలో వెలుగుతున్న భగవాన్ రాజ్‌ను స్థానిక మండల ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

దోమ.పిబ్రవరి 7 ప్రభాతవార్త : మండల పరిధిలోని మోత్కూర్ గ్రామా నికి చెందిన మడుగు రాములు ఆకస్మికంగా మృతి చెందాడు.ఈ విష యం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మెన్ మనోహర్‌రెడ్డి బిఎం ఆర్ పౌండేషన్‌ద్వారా ఆర్థిక సహాయం అందజేశారు. మంగళవారం తమ కార్యకర్తల ద్వారా కుటుంబ సభ్యులను పరమార్శించి అంత్యక్రియ ల కోసం 5000 వేల కుటుంబ సభ్యులకు ఆర్థిక సమాయం అందజే శారు.ఈ కార్యరకమంలో బాల్‌రాజు,సత్యనారాయణ, నర్సిములు, రాజు,మల్లేశం,హన్మంతు,శ్రీను పాల్గొన్నారు.

వికలాంగ ధృవీకరణ పత్రాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

వికారాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త: సదరము క్యాంపు ద్వారా విక లాంగుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయుటకు మీ సేవా కేంద్రాలలో ఈనెల 09 న ఉదయం 11 గంటల నుంచి స్లాట్ బుక్ చేసుకోవాలని డీఆర్‌డీఓ కృష్ణన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 13న ఓహెచ్ కేటగిరి లో తాండూర్ ప్రభుత్వాసుపత్రిలో, 14న ఓహెచ్ కేటగిరిలో వికారాబాద్ ప్రభుత్వాసుపత్రిలో, 22న హెచ్ఐ కేటగిరీలో వికారాబాద్ ప్రభుత్వాసుపత్రిలో, 27న ఎంఆర్, ఎంఐ కేటగిరీలో తాండూరు ప్రభు త్వాసుపత్రిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మొత్తం 290 మందికి అసెస్‌మెంట్ చేయనున్నట్లు పేర్కొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

ముదిరాజ్ సంఘం నాయకులకు సర్టిఫికేట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కాలె

షాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. నాగర్‌కుంట మత్స్య సంఘం సర్టిఫికేట్‌ను చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే కాలె యాదయ్య, మత్స్యశాఖ అధికారులు చేతుల మీదుగా సర్టిఫికేట్‌ను సంఘం నాయకులు పి.నర్సింలు, సభ్యులు తీసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డప్పటి నుండి ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి ప్రత్యేక చొరవ చూపిస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని మత్స్యకారులు సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్య క్షుడు ఎన్.లింగం, గౌరవ అధ్యక్షుడు కె.వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి పి.మాణె య్య, కార్యదర్శి పోచయ్య, సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

కంటివెలుగు కార్యక్రమం పేదలపాలిట వరం

: సర్పంచ్ శ్రావణి, ఎంపిటిసి లక్ష్మి

దెబ్బడగూడ గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

కందుకూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్రమం పెదలపాలిట వరంలాంటిదని ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకో వాలని దెబ్బడగూడ సర్పంచ్ ఏనుగు శ్రావనిజంగారెడ్డి, ఎంపిటిసి ఎల్మతి లక్ష్మి దేవేందర్‌రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం దెబ్బడగూడ గ్రామంలో కంటివె లుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు... ప్రజలలో నెలకొన్న కంటి రుగ్మతులను గుర్తించి వారికి సరైన వైద్యం కావలసిన కళ్ళజోల్లు అందించడానికి వైద్యుల సలహాలను అందించడానికి ప్రభుత్వం గ్రామాలవారిగా కంటివెలుగు కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బి రాధిక, క్యాంప్ ఆఫీసర్ డా సౌమ్య సిహెచ్ఓ కె రవిందర్, పిఎంఓ శ్రీనివాస్, భారతి, ఎన్ఎంలు నికిత, పార్వతి, ఎంపిహెచ్ఎ సైదులు, యాదగిరి, ఆశావర్కర్‌లు చం ద్రకళ,యాదమ్మ, ఉపసర్పంచ్ చెంచు గణేష్, వార్డు సభ్యులు జంగయ్య, యా దమ్మ, రమాదేవి, అలివేలు, మండల పరిషత్ కోఅప్షన్ సభ్యులు సులేమాన్, పంచాయతీ కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, కారోబార్ ఎండి వహీద్, కళ్యాం పెద్దబా ల్‌రెడ్డి, సిసిలు నర్సింహ్మ, విఒఎస్ రాధ, ఉమ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా : సర్పంచ్ రమేష్

గ్రంధాలయానికి భూమి పూజ చేస్తున్న సర్పంచ్ దూస రమేష్

యాచారం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

గ్రామంలోని ప్రాథమిక అవసరాలు తీరుస్తూ గ్రామాన్ని మండలంలోనే ప్రథమం గా అభివృద్ధి పథంలో నడిపిస్తానని, ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తాడిపర్తి సర్పంచ్ దూస రమేష్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో ఎన్ఆర్ఐ సహకారంతో అమెజాన్ ఎడబ్ల్యుఎస్‌సిఎస్ఆర్ నిధుల ద్వా

మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి

- రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్

శిక్షణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న బీసీ కమిషన్ సభ్యులు.

తాండూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :

సమాజంలో మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. తాండూరులో బ్యాంకర్లు, గ్రామీణ కౌత్సాహికుల సంస్థ(బిఐఆర్ఈడి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంబ్రాయిడరీ శిక్షణా కేంద్రాన్ని మంగళవారం రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద పటేల్ సందర్శించారు. మహిళలలు శిక్షణ పొందుతున్న డిజైన్ వర్కులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికాభివృద్ధి దిశగా అడుగులు వేయాలని సూచించారు. మహిళలలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు భవిష్యత్తులో ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో తోడ్పాటునందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఐఆర్ఈడి కోఆర్డినేటర్ సత్తయ్య, ట్రైనర్ సంధ్యారాణి, నాయకులు విష్ణు, లక్ష్మణ్, యువసేన సభ్యులు భాను ప్రసాద్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పైపులైన్ పనుల పరిశీలన

నాగారం ఫిబ్రవరి7,ప్రభాతవార్త :

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 17వ.వార్డు సత్యనారాయణ కాలనీ రోడ్డు నెంబర్ వన్‌లో భూగర్భ డ్రైనేజీ పైపులైన్ పనులను మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి పరిశీలించారు.డ్రైనేజీ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్లకు చైర్మన్ సూచించారు.

రోడ్డు కబ్జా స్థలాన్ని పరిశీలిస్తున్న చైర్మన్

మున్సిపాలిటీ పరిధిలోని భాగ్యనగర్ కాలనీ రోడ్డు కబ్జా చేశారని కాలనీ వాసులు చైర్మన్ చంద్రారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.మంగళవారం కాలనీ వాసులతో కలిసి రోడ్డు కబ్జా స్థలాన్ని చైర్మన్ పరిశీలించారు. రోడ్డును కబ్జా చేసిన ఎంతటి వారైనా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు నాగరాజు, కాలనీ వాసులు, పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో ధరణి సహాయ కేంద్రం

చౌడపూర్ ఫిబ్రవరి7,ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ధరణి సమస్యల పరిష్కారానికి వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ధరణి సహాయకేంద్రం ఏర్పాటు చేశారు.మండల తహసీల్దార్ అశోక్ కుమార్ మాట్లాడుతూ...ధరణిలో ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిపై ఫిర్యాదులు ధరణి సహాయం కేంద్రం ద్వారా స్వీకరిస్తామని,ప్రతి రోజు ఉదయం నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ధరణి సహాయ కేంద్రంలో సహాయకులు ప్రేమ్ కుమార్,రమేష్‌లకు దరఖాస్తు అందిస్తే దరఖాస్తుదారుడికి సలహాలు,సూచనలు,వారి సందేహాలను నివృత్తి చేస్తారని అశోక్ తెలిపారు.అదే విధంగా ప్రతి సోమవారం మధ్యాహ్నం రెండు గంటల వరకు చౌడాపూర్ మండల కార్యలయంలో తహసిల్దార్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తామని ప్రజలు ఉపయోగించుకోవాలని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ ఆధ్వర్యంలో మీసేవ ప్రతినిధులు, ఇంటర్నెట్ సేవా కేంద్రాల ప్రతినిధులతో ధరణి సమస్యలపై స్లాట్ బుకింగ్ సమయంలో చూసుకోవాల్సిన జాగ్రత్తలను ,సలహాలు సమావేశంలో తహసీల్దార్ సూచించారు.కార్యక్రమంలో ఆర్ఐ.లింగప్ప,ఎస్ఏ వెంకటగిరి,సాయి,తదితరులు పాల్గొన్నారు.

ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్‌లో వినతి

పోలీస్టేషన్‌లో పోలీసులకు వినతిపత్రాన్ని అందిస్తున్న నాయకులు

కొడంగల్,ఫిబ్రవరి 7ప్రభాతవార్త

కులాల మధ్య చిచ్చురేపేలా సినిమాని ఆధారంగా చేసుకొని ముస్లిం ప్రవక్త మొహమ్మద్‌పై నినాదాలు ఇవ్వడం సరైంది కాదని ఎంఐఎం పార్టీ తాలూకా అధ్యక్షులు ఎస్బీ.గుల్షన్ అన్నారు.మధ్యప్రదేశ్‌లోని ఇండోర్ పట్టణంలో పఠాన్ సినిమాను ఆధారంగా చేసుకొని ముస్లిం ప్రవక్త మొహమ్మద్ పేరు తీసుకొని స్లోగన్స్ ఇస్తూ మతాలను రెచ్చగొట్టడం సమంజసం కాదన్నారు.ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగోట్టేందుకు భజరంగ్ దళ్,ఆర్ఎస్ఎస్ కుట్ర పన్నడం తగదన్నారు.అనంతరం పోలీస్‌స్టేషన్‌లో పోలీసుల అధికారులకు వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు సర్ తాజ్,హుస్సేన్, సలీం ,అబ్బు,నయిం, ముర్తుజా, హ మీద్,ముజీబ్,జఫర్,ముస్తఫా,అర్షద్‌అలీ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో పోటీపరీక్షల పుస్తకాలు చదవండి

-పాఠకులకు తగిన ఏర్పాట్లు

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ శాఖ గ్రంథాలయంలో పోటీపరీక్షలకు సంబంధించి పుస్తకాలు అన్ని అందుబాటులో ఉన్నాయని గ్రంథాలయ ఇంచార్జ్ విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. పోటీపరీక్షలకు సన్నద్దమవుతున్న విద్యార్థులు, నిరుద్యోగుల విజ్ఞప్తి మేరకు గ్రంథాలయం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు తెరచి ఉంటుందని ఆమె తెలిపారు. పోటీపరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులు, విద్యార్థులు గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను వినియోగించుకొని చదువుకోవాలని సూచించారు. గ్రంథాలయంలో త్రాగునీరు, వాష్‌రూమ్, గాలివెలుతురు ఉంటుందని ప్రశాంత వాతావరణ కల్గిన గ్రంథాలయాన్ని పాఠకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

గ్రామాల్లో విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి చేయండి

-సమీక్షా సమావేశంలో ఎంపిపి తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా

విద్యుత్తు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ఎంపిపి బాలేశ్వర్‌గుప్తా

యాలాల ఫిబ్రవరి 7,ప్రభాతవార్త :

గ్రామాల్లో చాలా కాలంగా తిష్ట వేసిన విద్యుత్ సమస్యలను ఎంపిపి తాళ్లపల్లి బాలేశ్వర్‌గుప్తా సీరియస్‌గా తీసుకున్నారు.విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు విద్యుత్తు అధికారుల, సర్పంచు,ఎంపిటిసి సభ్యులతో మంగళవారం సమీక్షా సమావేశంనిర్వహించారు.ప్రతిసారీ మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులు విద్యుత్ సమస్య,ఆ సమస్యను పరిష్కరించే అధికారుల తీరుపై గళం విప్పి గందరగోళం చేయడంతో ఎంపిపి ట్రాన్స్‌కో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టారు.సమీక్షా సమావేశానికి హాజరైన సర్పంచులు,ఎంపిటిసిలు గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను సమావేశంలో ప్రస్తావించారు.ముఖ్యంగా నేలకొరిగిన వైర్లను సరిచేయడం,అవసరమైన చోట విద్యుత్ స్థంభాలు,వైర్లు ఏర్పాటు చేయాలని ప్రజాప్రతినిధులు సమావేశంలో పేర్కొన్నారు.లో ఓల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలనిపలువురు సమావేశంలో ఎంపిపి దృష్టికి తీసుకువచ్చారు.సర్పంచులు ,ఎంపిటిసిలు ప్రస్తావించిన సమస్యలను తాండూరు విద్యుత్తు ఎడిఇ ఆదినారాయణ,ఎఇలునోట్ చేసుకున్నారు.వీలైనంత త్వరగా గ్రామాల్లో నెలకొన్న విద్యుత్‌కు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించాలని బాలేశ్వర్ గుప్తా అధికారులకు సూచించారు.రానున్న మండల సర్వసభ్య సమావేశం వరకు గ్రామాల్లో విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ఎంపిపి అధికారులకు సూచించారు.డివిజన్ స్థాయిలోపరిష్కారానికి నోచుకోని సమస్యలను ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి దృష్టికి తీకెళ్లి పరిష్కరించే దిశగా చూస్తానని బాలేశ్వర్ భరోసా ఇచ్చారు.కరెంటు సమస్యపరిష్కారంలో అధికారులు జవాబుదారితనంగా స్పందించాలని ఎంపిపి కోరారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా అయ్యప్పకొండ శివాలయ ప్రారంభోత్సవ ఉత్సవాలు

-మూడు రోజుల పాటు జరగనున్న ఉత్సవాలు
-శివనామస్మరణతో మారుమ్రోగిన అయ్యప్పకొండ
-పట్టణంలో భక్తి శ్రద్ధలతో శివలింగం ఊరేగింపు

పట్టణంలో ఊరేగింపు నిర్వహిస్తున్న శివభక్తుడు

ఆమనగల్లు, ఫిబ్రవరి07, ప్రభాతవార్త:

ఆమనగల్లు పట్టణ సమీపంలోని అయ్యప్పకొండ వద్ద నూతనంగా నిర్మించిన శివాలయం ప్రారంభోత్సవ ఉత్సవాలు మంగళవారం అట్టహాసంగా కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించి మూల విరాట్‌ల విగ్రహ ప్రతిష్టత చేపట్టనున్నారు. కాగా మొదటిరోజు ఉదయం మహాగణపతి, శైవపుణ్యాహవాచనము, పంచకలశారధన, అఖండ దీపారాధన, అఖండ భజనలు చేపట్టారు. వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఆలయ ఉత్సవాలు కొనసాగాయి. పట్టణానికి చెందిన శివభక్తుడు రేగట్టి శ్రీనివాస్ అలియాస్ సహార శ్రీనివాస్ సొంతంగా అయ్యప్పకొండ దక్షిణ భాగంలో శివాలయాన్ని నిర్మించారు. నూతనంగా నిర్మించిన ఆలయంలో గణపతి, భవాని, రామలింగేశ్వరస్వామి, నంది, వీరభద్రస్వామి, నాగులు, ధ్వజస్థంభ, శిఖర, బలిపీఠం ప్రతిష్టించనున్న విషయం పాఠకులకు విధితమే. తొలిరోజు శివస్వాములు భజనలు, కీర్తనల మధ్య ప్రత్యేక వాహనంలో శివలింగం, నంధీశ్వరుడిని ఊరేగింపు నిర్వహించారు. పట్టణంలోని శ్రీఆంజనేయస్వామి ఆలయం నుండి అయ్యప్పకొండ వరకు ఊరేగింపు భక్తిశ్రద్ధల మధ్య సాగింది. మహిళలు మంగళహారతులు చేపట్టి ఊరేగింపులో పాల్గొన్నారు. శివస్వాముల భజన కీర్తనలతో పురవీధులు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.

సిఎం కెసిఆర్ ఆదేశాలతో ఆత్మీయ సమ్మేళనం వాయిదా

-మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి

కొడంగల్,ఫిబ్రవరి 7ప్రభాతవార్త

కొడంగల్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తలు,అభిమానులతో ఈనెల 9న నిర్వహించాల్సిన ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు వాయిదా వేసినట్లు మాజీ ఎమ్మెల్యే ఆర్.గురునాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన కొడంగల్‌లో తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ... ఈనెల 9న బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులతో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవడం జరిగిందని,అందులో భాగంగా ఇదివరకే నియోజకవర్గంలోని పలు మండలాల్లో పర్యటించడం జరిగిందన్నారు.అయితే ముఖ్యమంత్రి కేసీఆర్ కార్యాలయం నుంచి తనకు ఫోన్‌కాల్ రావడంతో పాటు అసెంబ్లీ సమావేశాల అనంతరం మాట్లాడుదామని సీఎం చెప్పడంతో పెద్దాయన నిర్ణయాన్ని గౌరవిస్తు సమావేశాన్ని వాయిదా వేయడం జరిగిందని తెలిపారు.సీఎం కేసీఆర్‌తో సమావేశం అనంతరం సమావేశం నిర్వహించే తేదిని ఖరారు చేయనున్నట్లు తెలిపారు.కొడంగల్ ఎమ్మెల్యేగా 5 సార్లు కొనసాగిన తాను ప్రజలకు సేవలు అందించానని,ఎన్నికల్లో పోటీ చేసేందుకు తన వయస్సు సహకరించక పోవడంతో పాటు గత అసెంబ్లీ ఎన్నికల్లో పట్నం నరేందర్‌రెడ్డికి ఒక్క ఛాన్స్ ఇవ్వాలని అదిష్టానం సూచనల మేరకు తాను రాత్రి పగలు కష్టపడి నరేందర్‌రెడ్డి గెలుపుకు కృషి చేయడం జరిగిందని గుర్తు చేశారు.కొడంగల్ నియోజకవర్గం తమదని,ఈ సారి ఎన్నికల్లో తన కుమారుడు మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి పోటీ చేయనున్నట్లు స్పష్టం చేసిన ఆయన త్వరలోనే సీఎం కేసీఆర్‌తో భేటి అనంతరం అధిష్టానం తీసుకునే నిర్ణయం అనంతరం తాను తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని పేర్కొన్నారు.తాను నిఖార్సైన బీఆర్ఎస్ నాయకుడినని తనపై కావాలనే కొంతమంది పనిగట్టుకొని వైఎస్ షర్మిలమ్మను కలిశానని,మరోపక్క పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో కలిసినట్లు అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో తాను సీనియర్ నాయకుడిని కావడంతో తనను యాదృచ్ఛికంగా కలిసి ఉండవచ్చని అంతేతప్ప భేటిలో ఎలాంటి రాజకీయాలు మాట్లాడుకోలేదన్నారు.సమావేశంలో నాయకులు లోకూర్తి జయతీర్థాచారీ,మాజీ సర్పంచ్‌లు పార్ వ్‌త్‌రెడ్డి,కుమ్మరి మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొండల్ రెడ్డి



అవుశాపూర్‌లోని కంటి వెలుగు వైద్య శిబిరంలో మహిళకు కళ్లజోడ్లు అందజేస్తున్న బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పి. కొండల్ రెడ్డి తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:

కంటి పరీక్షలు చేయించుకుని వైద్య సేవలు పొందాలని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలంలోని అవుశాపూర్ గ్రామంలో కొనసాగుతున్న కంటి వెలుగు వైద్యశిబిరాన్ని మంగళ వారం సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కంటి అద్దాలు మంజూరు అయిన వారికి అద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు అంధత్వం రాకూడదని ప్రభుత్వమే ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యపరీక్షలు నిర్వహించి కళ్లజోడ్లు, మందులు అందజేస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత ఏడు రోజులుగా గ్రామంలో 550 మందికి కంటి పరీక్షలు నిర్వహించి వంద మందికి రీడింగ్ గ్లాసులు పంపిణీ చేసినట్లు తెలిపారు. 125 మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసులు అవసరమున్నవని వారికి వారం రోజుల్లో అందజేస్తామని అన్నారు. మరో ఐదుగురికి కంటి ఆపరేషన్లు అవసరముందని వారికి త్వరలో ఆపరేషన్లు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు డొంకెని బిక్షపతి గౌడ్, గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, గ్రామ రైతు బంధు అధ్యక్షుడు కొట్టి గోపాల్‌రెడ్డి, పంచాయతీ సభ్యులు కొలిచేలిమె వీరేశం, బొడిగే శ్రీనివాస్ గౌడ్, కవాడి కుశలవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కందకట్ల దయాకర్ రెడ్డి, గుర్రం వినయ్ రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవుశాపూర్ శ్రీ ఉమా మహేశ్వరీడి ఆలయ కమిటీ ఏన్నిక ఏకగ్రీవం

ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:

మండలంలోని అవుశాపూర్ గ్రామ శ్రీ ఉమామహేశ్వర ఆలయ కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గ్రామస్తులు మంగళవారం నాడొక ప్రకటనలో తెలిపారు. ఆలయ ఆవరణలో సమావేశమైన గ్రామస్తులు ఆలయ నిర్వహణకు కొత్త కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా పన్నాల మల్లారెడ్డి, ఉపాధ్యక్షుడిగా కొట్టి సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, కోశాధికారిగా మేగోటి వెంకటేశ్, ఆలయ కమిటీ ముఖ్య సలహాదారులుగా గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు డొంకెని బిక్షపతి గౌడ్, మాజీ ఎంపీటీసీలు ఏనుగు లక్ష్మారెడ్డి, కొట్టి గోపాల్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొడిగే శ్రీనివాస్ గౌడ్, కుశలవరెడ్డి, బీజేపీ నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కవాడి మాధవ రెడ్డి, మేడబోయిన జంగయ్య ముదిరాజ్, కె. వామన్‌రెడ్డి, ఆలయ పూజరి సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

అవుశాపూర్‌లోని శ్రీ ఉమామహేశ్వరీడి ఆలయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైన సభ్యులతో గ్రామ ముఖ్యనాయకులు

భూనిర్వాసితులకు న్యాయం చేయండి

అఖిల పక్షం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాలె యాదయ్యకు వినతి పత్రం అందజేస్తున్న అఖిలపక్షం నాయకులు

షాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :

చందన్‌వెల్లి భూనిర్వాసితులకు న్యాయం చేయాలని అఖిల పక్షం నాయకులు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్యకు బాధిత రైతులతో కలిసి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... చందన్‌వెల్లిలోని సర్వే నెం.190లో టీఎస్ఐఐసీ భూసేకరణలో 110మంది రైతులకు నష్టపరిహారం అందలేదని వారు గత ఆరు నెలలుగా హైతాబాద్ చౌరస్తాలో ధర్నా నిర్వహిస్తున్నా, ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోలేదన్నారు. చందన్‌వెల్లి భూనిర్వాసితులు తమకు న్యాయం చేయాలని అఖిల పక్షం నాయకులతో కలిసి చేవెళ్లలో క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాలె యాదయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... జిల్లా కలెక్టర్, చేవెళ్ల ఆర్డీవోలతో మాట్లాడతానని వారికి తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి పామెన భీంభరత్, బీజేపీ చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, బీజేపీ నాయకులు రాము,కిరణ్, మాణెయ్య, బీఎస్పీ నాయకులు విజయ్‌కుమార్, ఆర్య, భూనిర్వాసితులు, నీరటి ఆంజనేయులు, వేమారెడ్డి, అనంతం తదితరులు ఉన్నారు.

డిపివోను సన్మానించిన సర్పంచ్‌లు, కార్యదర్శులు

డిపివోను సన్మానిస్తున్న దోమ సర్పంచులు

దోమ.ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :

వికారాబాద్ జిల్లా పంచాయతీ అధికారి నూతనంగా దోమ మండలమునకు రావడంతో మంగళవారం నాడు దోమ మండల సర్పంచ్‌లు,పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు. జిల్లా పంచాయతీ అధికారి తరుణ్‌కుమార్, డిఎల్‌పివో అనితా ఇద్దరు అదికారులు దోమ మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు.పంచాయతీలకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం దోమ మండల పరిషత్ కార్యాలయములో మండల సర్పంచులు,కార్యదర్శులు జిల్లా అధికారులను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమములో ఎంపివో సోమలింగం,దోమసర్పంచ్ రాజిరెడ్డి,దోర్నాల్‌పల్లి సర్పంచ్ యాదయ్య, దాదాపూర్ సర్పంచ్ క్రిష్ణ,తిమాయపల్లి సర్పంచ్ అంజి,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కంటి వెలుగు బృహత్తర కార్యం

: ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

కంటి పరిక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

జిల్లెడు చౌదరిగూడ, ఫిబ్రవరి 7,(ప్రభాతవార్త):

కంటి వెలుగు దేశంలో ఎక్కడ లేని ఒక చక్కటి పథకంఅని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య మాజ్‌లో కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపుతో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రారంభించారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని వారందరు కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్పోరేట్ స్థాయిలో వైద్య పరిక్షలు నిర్వహించి నాణ్యమైన అద్దాలతో పాటు మందులు ఇస్తున్నట్లు వివరించారు. ఆపరేషన్ అవసరమైన వారికి చేయించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ యాదమ్మ, జడ్పీటీసి స్వరూప, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీఓ మహేష్ బాబు, హఫీజ్, రాజేష్ పటేల్, నర్సింగ్‌రావు,జబ్బార్, అక్రమ్, మాణయ్య, వెంకటస్వామి, డా.అమృత జోసెఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

దేవనోనిగూడలో వైభవంగా మైసమ్మ దేవత ఉత్సవాలు

పూడూరు మడలం దేవనోనిగూడలో జరిగిన మైసమ్మ దేవత ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు

పూడూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :

వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోని దేవనోనిగూడ గ్రామదేవత మైసమ్మ దేవాలయంలో నిర్వహించిన ఉత్సవ కార్యక్రమాలు మండళవారం వైభవంగా జరిగాయి.రెండు రోజులపాటు జరిగిన ఉత్సవాల సందర్భంగా సోమవారం మైసమ్మ మాతాకి గ్రామంలోని భక్తులు పలు రకాల పిండివంటలు తయారుచేసి నైవేధ్యం సమర్పించేందుకు ఒగ్గు కళాకారులు (బీర్లవారు) డోలు, వాయిధ్యాలు,డప్పు చప్పుళ్ల మధ్య వీధివీధిలో కలియ తిరుగుతూ దేవాలయం వరకు భారులు తీరారు.మధ్యాహ్నం అమ్మవారిఆలయం ఆవరణంలో జోగిని చేత భవిష్యవాణి కార్యక్రమం జరిగింది.అనంతరం పోతురాజుల విన్యాసాలు,శివ సత్తుల పూనకాలు భక్తులను ఆలరింపజేశాయి.ఈ సందర్భంగా గ్రామస్తులతోపాటు మండలంలోని వివిధ పార్టీల నాయకులు,చుట్టు ప్రక్కల గ్రామాలవారు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మ్రొక్కులు తీర్చుకున్నారు.దీంతో గ్రామం అంతా శ్రీ మైసమ్మమాతవారి నామస్మరణతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాధాలు అందజేశారు.

ప్రథమ చికిత్సపై అవగాహన కలిగి ఉండాలి : ఏసీపీ వెంకట్‌రెడ్డి

మేడ్చల్, ఫిబ్రవరి 7. ప్రభాతవార్త ఃి

ప్రమాదానికి గురైన వారికి అత్యవసరంగా అందించే ప్రథమి చికిత్స పై కార్మికులు అవగాహన కలిగి ఉండాలని మేడ్చల్ ఏసీపీ వెంకట్‌రెడ్డి తెలిపారు. మేడ్చల్‌లోని షీలా ఫోం కంపనీలో మంగళవారం ఈఎంఆర్ఐ ఆధ్వర్యంలో ప్రథమి చికిత్స పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏసీపీ ఈ సందర్భంగా మాట్లాడుతూ కంపనీలల్లో అనుకోని సమయంలో ప్రమాదం జరిగినప్పుడు వెంటనే ప్రథమి చికిత్స అందిస్తే ప్రమాద స్థాయిని తగ్గించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రథమ చికిత్స పై అవగాహన కలిగిఉన్నప్పుడే అందించడానికి అవకాశముంటుందని అన్నారు. ముఖ్యంగా కంపనీల్లో పని చేసే వారు ఇలాంటి శిక్షణను తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మేడ్చల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, ట్రాఫిక్ సీఐ ఎస్ఎన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది, కంపనీ సిబ్బంది, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

దౌల్తాబాద్,ఫిబ్రవరి 07,ప్రభాతవార్త:

దౌల్తాబాద్ మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యలయంలో మంగళవారంరోజు ఎంపీపీ పటేల్‌విజయ్‌కుమార్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా నిర్వహించారు.ఈ సంధర్భంగా సర్పంచులు,ఎంపీటీసీలు తమ గ్రామాల సమస్యల పట్ల అధికారులను నిలదీశారు.సమావేశంలో ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, ఎంపీఓ రవీందర్,ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,ఆయా శాఖల అధికారులు,పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ధరణి సహాయక కేంద్రం ప్రారంభం

-రైతులు సద్వినియోగం చేసుకోవాలి

బొంరాస్‌పేట్,ఫిబ్రవరి07,ప్రభాతవార్త ఃి

బొంరాస్‌పేట్ మండల రైతులు ధరణి సహాయ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ షర్మిల అన్నారు.మంగళవారం నాడు తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా పాలనధికారి ఆదేశానుసారం ధరణి సహాయ కేంద్రాన్ని ఆమే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ...ప్రతి రోజు 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు ఈ సహాయక కేంద్రం అందుబాటులో ఉంటుందన్నారు.రైతులు ధరణి సమస్యలపై ఉన్న సందేహాలను సంబంధిత విఆర్ఏలకు తెలిపి అవసరమైన సూచనలను తీసుకోని వాటిని త్వరగా పరిష్కరించుకోవాలన్నారు.మీ సేవాకేంద్రాల కేంద్రాలలో ఆన్లైన్ ప్రక్రియలో నమోదు చేసుకోవాలని,రైతుల భూ సమస్యల పరిష్కరానికి సత్వరమే కృషిచేస్తామని తహసీల్ధిర్ తెలిపారు.ఆన్లైన్‌లో మొత్తం 105 భూ సమస్యలు ఉన్నయని వాటిని త్వరగా పరిష్కరించేందుకు కృషిచేస్తామని అన్నారు.ధరణి సహాయక కేంద్రం ద్వార రైత